WWW.EPAPER.MAHADAILY.COM
మహా పత్రిక
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
26-10-2025



## గలీజ్ సింగరేణి స్టేడియం!

రాష్ట్ర జాతీయ స్థాయి క్రీడ పోటీలకు, సింగరేణి కోల్ ఇండియా క్రీడలకు వేదికగా నిలిచిన సింగరేణి ప్రకాశం స్టేడియం అస్తవ్యస్తంగా నిలిచింది. గత ఐదు రోజులుగా వర్షా ల వల్ల మైదానం బురదమయంగా మారింది. దీపావళి సందర్భంగా స్టేడియంలో వ్యాపారస్తులు టపాసుల అమ్మకాల కొరకు గుడారాలను ఏర్పాటు చేసుకున్నారు. 05

## డ్రగ్స్‌పై యుద్ధం



04

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆధ్వర్యంలో జరుగుతున్న డ్రగ్స్‌పై యుద్ధం కార్యక్రమాల్లో భాగంగా మణుగూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో భారీ ర్యాలి.. మానవహారం నిర్వహించారు. సురక్ష బస్టాండ్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ ప్రధాన రహదారి మీదుగా టిడిపి సెంటర్ వరకు కొనసాగింది.


08

## పేరుకి నియోజకవర్గ కేంద్రం సదుపాయాలకు దూరం

పేరుకి నియోజకవర్గ కేంద్రం అయిన అశ్వారావుపేట అభివృద్ధి పరంగా మాత్రం వెనుకబడిపోయింది. నియోజకవర్గానికి సంబంధించిన ప్రధాన కార్యాలయాలు, ప్రభుత్వ విభాగాలు, సదుపాయాలు ఇక్కడ ఉండాల్సిన అవసరం ఉన్నా, అనేక విభాగాలు ఇతర మండలాలకు తరలించబడుతున్నాయి.

ఖమ్మం బ్యూరో, మహా


02

# కిక్కు లక్కు ఎవరికి?

## 27 న మద్యం షాపుల లక్కీ డ్రా

### ఉమ్మడి ఖమ్మంలో 30% తగ్గిన దరఖాస్తులు
### పెరిగిన ఫీజుతో ఆదాయం అంతంత మాత్రమే

మద్యం దుకాణాల లైసెన్స్‌ల కోసం దరఖాస్తుల స్వీకరణ గడువు ముగియడంతో, ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాపారుల్లో ఇప్పుడు తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈనెల 27న నిర్వహించే లక్కీ డ్రాలో 'కిక్కు' ఎవరికి దక్కుతుంది, ఎవరికి నిరాశ మిగులుతుందనే చర్చ జోరుగా సాగుతోంది. వాస్తవానికి ఈనెల 18నే గడువు ముగియాల్సి ఉన్నా, బీసీ జేఏసీ బంద్, బ్యాంకు సెలవులు వంటి కారణాల వల్ల ప్రభుత్వం దరఖాస్తుల స్వీకరణ గడువును 23వ తేదీ వరకు పొడిగించింది. ఈ గడువు పొడిగింపు తర్వాత కూడా ఆశించిన స్థాయిలో దరఖాస్తులు రాలేదు ఖమ్మం ఉమ్మడి జిల్లాలో దరఖాస్తుల సంఖ్య గత లైసెన్స్ పీరియడ్‌తో పోలిస్తే గణనీయంగా పడిపోయింది.

Follow: @ANNTELUGU
26-5-2025
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



# డ్రగ్స్ నిర్మూలన దిశగా చైతన్యం

## వడ్డెర బజార్‌లో నకాబంది, కార్డెన్ అండ్ సెర్చ్

- అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో పోలీసుల విస్తృత తనిఖీలు
- బెల్ట్ షాపులపై దాడులు, 16 లీటర్ల మద్యం స్వాధీనం
- ప్రజల్లో అవగాహన కల్పించిన పోలీసులు

**అశ్వారావుపేట, మహా:** మాదకద్రవ్యాల దుష్ప్రభావాల నుంచి సమాజాన్ని కాపాడాలనే లక్ష్యంతో చైతన్యం - డ్రగ్స్‌పై యుద్ధం కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని వడ్డెర బజార్ కాలనీలో పోలీసులు భారీ స్థాయిలో నకాబంది, కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. పోలీసులు ఈ సందర్భంగా సుమారు 70 మోటార్ సైకిళ్లు, 4 ఆటోలు, 4 కార్లు, 6 ట్రాక్టర్లు, 2 లారీలు తనిఖీ చేశారు. బెల్ట్ షాపులను పరిశీలించి సుమారు 16 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు. మాదకద్రవ్యాల విక్రయాలు, వినియోగాన్ని అరికట్టడమే కాకుండా డ్రగ్స్ వలన కలిగే అనర్థాలపై ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి. నాగరాజు, అశ్వారావుపేట, దమ్మపేట ఎస్సైలు, పోలీసు సిబ్బంది



పాల్గొన్నారు. ప్రజల సహకారంతో అశ్వారావుపేట మండలాన్ని మాదకద్రవ్య రహిత ప్రాంతంగా మార్చడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని సీఐ నాగరాజు తెలిపారు.

### ప్రజల్లో అవగాహన అవసరం...

పోలీసులు వడ్డెర బజార్ కాలనీ ప్రజలకు డ్రగ్స్ వల్ల కలిగే శారీరక, మానసిక హానులను వివరించారు. యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు కుటుంబ సభ్యులు, పెద్దలు జాగ్రత్త వహించాలని సూచించారు.

### ప్రజల సహకారం కీలకం

అశ్వారావుపేట పోలీసుల ప్రకారం, డ్రగ్స్ వ్యసనం నిర్మూలనలో ప్రజల సహకారం అత్యంత అవసరం. అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. మాదకద్రవ్యాలపై పోరాటం కొనసాగుతుందని అధికారులు తెలిపారు.



# కిక్కు లక్కు ఎవరికి?

- 27 న మద్యం షాపుల లక్కీ డ్రా
- ఉమ్మడి ఖమ్మంలో 30% తగ్గిన దరఖాస్తులు
- పెరిగిన ఫీజుతో ఆదాయం అంతంత మాత్రమే





**ఖమ్మం బ్యూరో, మహా:** మద్యం దుకాణాల లైసెన్స్‌ల కోసం దరఖాస్తుల స్వీకరణ గడువు ముగియడంతో, ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాపారుల్లో ఇప్పుడు తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈనెల 27న నిర్వహించే లక్కీ డ్రాలో 'కిక్కు' ఎవరికి దక్కుతుంది, ఎవరికి నిరాశ మిగులుతుందనే చర్చ జోరుగా సాగుతోంది. వాస్తవానికి ఈనెల 18నే గడువు ముగియాల్సి ఉన్నా, బీసీ జేఏసీ బంద్, బ్యాంకు సెలవులు వంటి కారణాల వల్ల ప్రభుత్వం దరఖాస్తుల స్వీకరణ గడువును 23వ తేదీ వరకు పొడిగించింది. ఈ గడువు పొడిగింపు తర్వాత కూడా ఆశించిన స్థాయిలో దరఖాస్తులు రాలేదు*ఖమ్మం ఉమ్మడి జిల్లాలో దరఖాస్తుల సంఖ్య గత లైసెన్స్ పీరియడ్‌తో పోలిస్తే గణనీయంగా పడిపోయింది. మొత్తం దరఖాస్తుల సంఖ్య సుమారు 30\% మేర తగ్గింది. ఖమ్మం జిల్లాలోని 116 మద్యం షాపులకు గత సీజన్లో 7,207 దరఖాస్తులు రాగా, ఈసారి కేవలం 4,300కే పరిమితమయ్యాయి. అదేవిధంగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 88 షాపులకు గతంలో 5,057 దరఖాస్తులు రాగా, ఈసారి సుమారు 3,800 మాత్రమే వచ్చాయి. మొత్తం మీద ఉమ్మడి ఖమ్మం జిల్లాలో దరఖాస్తులు 12,264 నుంచి 8,200కి పడిపోయాయి.దరఖాస్తులు భారీగా తగ్గినప్పటికీ, లైసెన్స్ ఫీజు పెరగడంతో ఎక్సైజ్ శాఖకు ఆదాయం మాత్రం స్వల్పంగా పెరిగింది. గతంలో దరఖాస్తు ఫీజు రూ. 2 లక్షలు ఉండగా, దాని ద్వారా ₹245.28 కోట్లు ఆదాయం సమకూరింది. ఈసారి ఫీజును రూ. 3 లక్షలకు పెంచడంతో, దరఖాస్తుల సంఖ్య 30.7% తగ్గినా, మొత్తం ఆదాయం ₹253 కోట్లుగా నమోదైంది. అంటే ఆదాయంలో కేవలం ₹9.72 కోట్లు అంటే 3.96% మాత్రమే వృద్ధి నమోదైంది.దరఖాస్తుల సంఖ్య తగ్గడానికి ప్రధాన కారణంగా రూ. 3 లక్షల భారీ దరఖాస్తు ఫీజు నిలిచింది. దీనివల్ల అనేక మంది చిన్న, మధ్యస్థాయి వ్యాపారులు వెనక్కి తగ్గారు. దీనికి తోడు, ఎన్నికల సీజన్ కావడంతో వ్యాపారులు పెట్టుబడుల విషయంలో జాగ్రత్త వహిస్తున్నారు. మార్కెట్ లాభాలు తగ్గిపోవడం, రియల్ ఎస్టేట్ మందగమనం వంటివి కూడా మద్యం వ్యాపారంపై నీడ వేశాయని వ్యాపారులు అభిప్రాయ పడుతున్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త ఎక్సైజ్ పాలసీ ఈనెల 27న జరిగే లక్కీ డ్రా ద్వారా దుకాణాల కేటాయింపు తర్వాత అమల్లోకి వస్తుంది.


Follow: @ANNTELUGU
26-10-2025
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

## ఖమ్మం జిల్లాలో పంటలకు తీరని నష్టం

వానాకాలంలో సాగైన పంటలకు ప్రస్తుత వర్షాలు ప్రతికూలంగా మారుతున్నాయి. జిల్లాలో మొత్తం 6,97,441 ఎకరాల్లో పంటలు సాగు చేశారు. ఇందులో వరి 2.95 లక్షల ఎకరాల్లో, పత్తి 2.25 లక్షల ఎకరాల్లో ఉంది. ప్రస్తుతం పత్తి పంట చేతికందుతున్న కీలక దశ కావడంతో, ఈ సమయాన వర్షంతో పంట నేలవాలుతోందని, కాయలోకి నీరు చేరి రంగు మారుతోందని రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. అసలే దిగుబడి పడిపోగా, ఇప్పుడు రంగు మారితే మద్దతు ధర దక్కే అవకాశం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. అలాగే, ఆరబెట్టిన మొక్కజొన్న కూడా రంగు మారే ప్రమాదముంది. అంతేకాక సత్తుపల్లి, కల్లూరు , పాలేరు తదితర ప్రాంతాల్లో వరి కోతలు మొదలుపెట్టారు. మిగతా చోట్ల వరి పొట్ట దశ నుంచి కోత దశకు చేరడంతో తాజా వర్షాల కారణంగా కోతలు వాయిదా పడుతున్నాయి.

## తెలంగాణలో వర్షాల సూచన

మంతా తుఫాన్ ప్రభావంతో తెలంగాణలోని ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో కూడా మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. హైదరాబాద్ సహా రాష్ట్రవ్యాప్తంగా వాతావరణం మేఘావృతమై ఉండి ఉరుములు, పిడుగులు సంభవించే అవకాశం ఉందని సూచించారు.






# దూసుకొస్తున్న మంతా తుఫాన్!

* వాతావరణశాఖ అలెర్ట్ జారీ
* ఖమ్మం జిల్లాకు ప్రభావం
* లోతట్టు ప్రాంతాల ప్రజలకు హెచ్చరికలు
* అప్రమత్తంగా ఉండాలని సూచన

**ఖమ్మం బ్యూరో, మహా:** ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం భయంకర తుఫానుగా మారి 'మంతా' అనే పేరుతో దూసుకొస్తోంది. నేటి నుంచి 3 రోజుల వరకు భారత వాతావరణ శాఖ అత్యంత కీలకమైనవిగా పేర్కొంది. ఈ తుఫాన్ తీరం దాటే సమయం అక్టోబర్ 28 అర్ధరాత్రి నుంచి 29 తెల్లవారుజామున మధ్య ఉండొచ్చని అంచనాలు వ్యక్తమవుతున్నాయి. గంటకు 70 నుండి 100 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపారు. అదే సమయంలో ఈ తుఫాను పరోక్ష ప్రభావం, ముఖ్యంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలపై కూడా కనిపించే సూచనలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో తీరప్రాంతాలు రెడ్ ఎలర్ట్ లో ఉండగా, మిగిలిన జిల్లాలు అప్రమత్తత స్థాయిలో ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో 70100 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని, సముద్రం తీవ్రంగా ఉంటుందని వాతావరణ శాఖ పేర్కొంది. మత్స్యకారులు సముద్రయాత్రలు తక్షణమే నిలిపివేయాలని స్పష్టంగా హెచ్చరించింది. లోతట్టు ప్రాంతాల ప్రజలు కంట్రోల్ రూమ్‌లతో సంపర్కంలో ఉండాలని, స్థానిక అధికారులు రాత్రి పూట గస్తీ బలగాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. విద్యుత్ వైర్లు, చెట్లు, భవనాలు దెబ్బతినే అవకాశం ఉండటంతో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.




## ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ప్రభావం

తీరానికి నేరుగా దూరంగా ఉన్నప్పటికీ, మంతా తుఫాన్ ప్రభావం ఉమ్మడి ఖమ్మం జిల్లా వాతావరణంపై స్పష్టంగా కనిపించే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు పేర్కొంటున్నారు. తుఫాన్ ఉత్తర దిశగా కదిలే సమయంలో గాలివానలు, ఉరుములు, పిడుగులు, మధ్యస్థ నుండి భారీ వర్షపాతం సంభవించవచ్చు. ఇప్పటికే ఖమ్మం జిల్లా కొన్నిచోట్ల తేలికపాటి వర్షా లు నమోదు అవుతున్నాయి. రాబోయే 48 గంటల్లో భారీ వర్షపాతం సంభవించే అవకాశం ఉందని హైదరాబాదు వాతావరణ కేంద్రం తెలిపింది. వర్షం, గాలి పెరగవచ్చన్న సూచనల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలి. చెట్లు, పాత ఇళ్ల వద్ద నిలబడకూడదు. విద్యుత్ లైన్లకు దగ్గరగా వెళ్లకూడదు. రైతులు పంటలను రక్షించుకోవటానికి తగిన చర్యలు తీసుకోవాలి. తీర ప్రాంతాలకు ప్రయాణం చేసేవారు తమ ప్రయాణాలు వాయిదా వేసుకోవాలి.

Follow: @ANNTELUGU
26-10-2025
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# డ్రగ్స్‌పై యుద్ధం

## మణుగూరులో పోలీసుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, మానవహారం




**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆధ్వర్యంలో జరుగుతున్న డ్రగ్స్‌పై యుద్ధం కార్యక్రమాల్లో భాగంగా మణుగూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో భారీ ర్యాలి.. మానవహారం నిర్వహించారు. సురక్ష బస్టాండ్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ ప్రధాన రహదారి మీదుగా టిడిపి సెంటర్ వరకు కొనసాగింది. అక్కడ మానవహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవిద్య కళాశాల విద్యార్థులు భారీగా పాల్గొని డ్రగ్స్‌కు నో చెప్పండి – జీవితాన్ని గెలుచుకోండి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి డీఎస్పీ రవీందర్ రెడ్డి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డీఎస్పీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, భవిష్యత్తు భారతం మీ చేతుల్లో ఉంది. మత్తు పదార్థాలు మన శరీరాన్నే కాదు.. కుటుంబాలను కూడా నాశనం చేస్తాయి, డ్రగ్స్‌ను దూరంగా ఉంచండి, ఇతరులను కూడా దూరంగా ఉంచండని విద్యార్థులను కోరారు. అలాగే మత్తు పదార్థాల వినియోగం లేదా విక్రయాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో సీఐ పాటి నాగబాబు, ఎస్సై సిహెచ్ నగేష్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బద్దం శ్రీనివాస్ రెడ్డి, న్యాయవాది కుర్మ విజయ్, శ్రీవిద్య కళాశాల నిర్వాహకుడు పుచ్చకాయల శంకర్, చిట్టి మల్లేష్, పోలీస్ సిబ్బంది, కళాశాల సిబ్బంది తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# విద్యారంగ సమస్యలపై రాష్ట్ర నాలుగో మహాసభలు




**టేకులపల్లి మహా:** (పి.డి.ఎస్.యూ) టేకులపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించారు పి.డి.ఎస్.యూ జిల్లా సహాయ కార్యదర్శి అరుణ్ మాట్లాడుతూ 1972లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అరాచకాలకు, ర్యాగింగ్, కుల వివక్షతకు వ్యతిరేకంగా నిలిచి పోరాడిన ఉస్మానియా అరుణతార జార్జిరెడ్డి, తన మిత్ర బృందంతో ఏర్పడిన ప్రగతిశీల విద్యార్థి ఉద్యమం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లక్షలాది మంది పేద విద్యార్థులకు అండగా నిలిచిందన్నారు. శాస్త్రీయ విద్యాసాధనకై, సమసమాజ స్థాపన కై కదులుతూ విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు పోరాడుతూ అనేకమంది విద్యార్థులు తమ ప్రాణాలను ప్రగతిశీల విద్యార్థి ఉద్యమం కొరకు త్యాగం చేశారన్నారు. వారి త్యాగంతో ఎరుపెక్కిన బిగిపిడికిలి జెండా నేటికీ విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటాలను నిర్వహిస్తూనే ఉందన్నారు. ఈ క్రమంలోనే గత ఉద్యమాల సమీక్షకై, నూతన కర్తవ్యాలకై రాష్ట్ర మహాసభలను వనపర్తి జిల్లా కేంద్రంలో అక్టోబర్ 28, 29, 30 తేదీలలో జరుపుకోబోతున్నదని తెలిపారు. అందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం రాష్ట్ర నాలుగవ మహాసభలను వనపర్తి జిల్లా కేంద్రంలో28 .29.30. తేదీలలో కార్యవర్గం నిర్వహించుకోబో తున్నదన్నారు. రాష్ట్రంలో విద్యారంగానికి మంత్రినికేటా యించే పరిస్థితి కనబడటం లేదని, రాష్ట్రంలో విద్యార్థులకు అందాల్సిన స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్మెంట్ నేటికీ నాలుగు సంవత్సరాల నుండి పెండింగ్ లోనే ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు లోకేశ్. తరుణి. ఉష.దిలీప్.సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు



# సబ్ స్టేషన్ స్థలాన్ని పరిశీలించిన మండల విద్యుత్ శాఖ అధికారులు

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కు కి కృతజ్ఞతలు తెలిపిన గ్రామ ప్రజలు

**బోనకల్ మహా:** బోనకల్ మండల కేంద్రంలోని గోవిందాపురం ఎల్ గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు చేయడం జరిగింది. సబ్ స్టేషన్ కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మూడు కోట్ల రూపాయల నిధులను విడుదల చేసింది గోవిందాపురం గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ స్థలాన్ని మండల విద్యుత్ శాఖ అధికారులు పరిశీలించిరు .ఈ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి ఐదు గ్రామాలు గోవిందాపురం, లక్ష్మీపురం, రామాపురం, గార్లపాడు, తూటికుంట్ల గ్రామాల ప్రజలకు రైతుల పంట పొలాలకు విద్యుత్ ఆటంకం లేకుండా గ్రామ ప్రజల సమస్యను తెలుసుకొని పరిష్కరించడం జరిగిందని తెలిపారు. గోవిందాపురం గ్రామానికి సబ్ స్టేషన్ మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ ప్రవీణ్ లైన్ మెన్ అర్జున్ మాజీ సర్పంచ్ ఉమ్మినేని బాబు. పుల్లయ్య.మనోజ్ కుమార్. సత్య. తిరుమలి సుబ్బారావు మరియు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నీలకంఠేశ్వరుని దర్శించిన ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, మహా:** పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం మణుగూరులోని కాకతీయుల కాలంనాటి ఆలయం లోని శ్రీ నీలకంఠేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. కార్తీకమాసం, నాగుల చవితి సందర్భంగా ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యేకు ఆలయ నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. ఆలయ నిర్వహణ అధికారి, కమిటీ చైర్మన్ కూచిపూడి బాబు, సభ్యులు, అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు భక్తులను పలకరించారు. ఈ సందర్భంగా శ్రీ నీలకంటేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో శివాలయం పీఠం యాకయ్య గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప మాలలు ధరించే స్వాములు దాతల సహాయంతో నిర్మాణం చేసిన టాయిలెట్స్ ను ప్రారంభించారు. అదేవిధంగా శ్రీ నీలకంటేశ్వర స్వామి ఆలయంకు చుట్టూ ప్రహరీ గోడ, రహదారులు అందంగా తీర్చిదిద్దే పూల మొక్కలతో గార్డెన్, లైటింగ్, మౌలిక వసతులు కావలసిన సౌకర్యాలకు సంబంధించి పనులకు అంచనా వ్యయం బిల్లు తయారు చేస్తే నిధులు మంజూరు చేస్తానని కమిటీ చైర్మన్ కూచిపూడి బాబుకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సూచించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వెంకటేశం, రమేష్, రఘురాం, సాయికిరణ్, సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు పీరినాకి నవీన్ , రహీం పాషా, శివ సైదులు, పాతూరి వెంకన్న, సుబ్బారెడ్డి, తరుణ్ రెడ్డి, శివాలయం పీఠం సభ్యులు విద్యాసాగర్ రెడ్డి, బాలు తదితరులు పాల్గొన్నారు.



మహా పత్రిక
ANN తెలుగు



## గ్రామ గ్రామాన గులాబీ జెండా ఎగరాలి

**టేకులపల్లి/ఇల్లందు మహా:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని బిఆర్ఎస్ పార్టీ ఆదేశాలతో... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగ.కాంతారావు స్థానిక ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జ్ బానోత్.హరిప్రియా నాయక్ ఆదేశానుసారం స్థానిక ఇల్లందు మండలం, రొంపెడు గ్రామంలో బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్... అజ్మీరా.బావ్ సింగ్ నాయక్ గులాబీ జెండాను ఎగరవేయడం జరిగింది.ఈ సందర్భంగా అజ్మీరా.బావసింగ్ నాయక్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో గులాబీ జెండా రెపరెపలాడడం కచ్చితంగా జరుగుతుంది అనీ.... 6 గ్యారంటీలతో 420 హామీలతో ప్రజలను మోసం చేసిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు కచ్చితంగా గుణపాఠం చెబుతారు అని...రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అది రుజు అవడం ఖాయం అని..రాబోయే బిఆర్ఎస్ గెలుపుకు నిదర్శనంగానే ఈరోజు పార్టీ ఆదేశానుసారం గులాబీ జెండాను ఎగరవేయడం జరిగింది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అజ్మీర రాంబాబు గూగుల్ సోమన్న బానోత్ గణేష్ అజ్మీర భార్గవ్ మూడు హరియా మంద శ్రీధర్ బానోతు రాంజీ గలిగా కృష్ణ సున్నపాక శంకర్ బానోతు రమేష్ అజ్మీరా రవి వంకుడోత్ అశోక్ అజ్మీర హరి మూడు బాలాజీ వంకుడోత్ సిరియా జర్పుల మోతిలాల్ పాల్గొన్నారు.

## పడగవిప్పుతున్న ఇసుక మాఫియా

**టేకులపల్లి మహా:** టేకులపల్లి మండలంలో పడగలుగుతున్న ఇసుక మాఫియా సంపత్ నగర్ పరిధిలోని పాలవాగు నుంచి ఇష్టానుసారంగా ఇసుక తవ్వి రాత్రి పగలు తేడా లేకుండా తోడేస్తున్న ఇసుకాసురులు వ్యవసాయ అవసరాలు సారం చేనులకు వెళ్లే రహదారులు ధ్వంసం అవుతున్నాయని గ్రామస్తులు ఎన్నిసార్లు మూల పెట్టుకున్న అధికారులు పట్టించుకున్న పాపాన పోవట్లేదు ఇదిలాగే సాగితే రానున్న రోజుల్లో గ్రామస్తులు తిరగబడే పరిస్థితులు ఏర్పడుతున్నాయి అక్రమ దందాకు చెక్ పెట్టి పారిదర్శకంగా కూపాన్లతో ధరపోటు కాకుండా తగు న్యాయం చేయాలని తదితరులు పాల్గొన్నారు ఇసుకను పర్యవేక్షించాల్సిన రెవిన్యూ పోలీస్ అటవీ శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారు అని గ్రామస్తులు మండిపడుతున్నారు.

## పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్

### విద్యార్థులకు అవగాహన కల్పించిన సీఐ నాగబాబు..

**మణుగూరు, మహా:** మణుగూరు పోలీస్ స్టేషన్‌లో శనివారం ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల్లో పోలీస్ శాఖ పనితీరుపై అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా సీఐ నాగబాబు విద్యార్థులకు పోలీస్ స్టేషన్ వ్యవస్థ, కేసుల నమోదు విధానం, నేర పరిశోధన పద్ధతులు, సాంకేతిక పరికరాల వినియోగం వంటి అంశాలను వివరిస్తూ పోలీసులు సమాజానికి రక్షణ కవచం. ప్రతి పౌరుడు చట్టాలను గౌరవించి, సమాజ నిర్మాణంలో భాగస్వామిగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సీ.హెచ్. నగేష్, ఏఎస్సై జ్యోతి, శ్రీవిద్య కళాశాల నిర్వాహకులు బద్దం శ్రీనివాస్ రెడ్డి, పుచ్చకాయల శంకర్, పోలీస్ సిబ్బంది ఝాన్సీ, నిరోషా, సత్యనారాయణ, వసంత్, మురారి, వెంకన్న, కాశయ్య, ప్రసాద్, ప్రత్యేక పోలీస్ బెటాలియన్ ఏఎస్సై నారాయణ తదితరులు పాల్గొన్నారు. స్థానిక కళాశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పోలీస్ స్టేషన్ కార్యకలాపాలను ప్రత్యక్షంగా పరిశీలించారు.



# గలీజ్ సింగరేణి స్టేడియం!

- వర్షాలకు పరిసర ప్రాంతాలు బురదమయం
- ఆవరణలో టపాసుల వ్యర్థాలు
- పగిలిపోయిన బీరు సీసాలు
- ఆటలకు నడకలకు ఆటంకం
- ఐదు రోజులు కావస్తున్నా తొలగించని వ్యర్థాలు
- ఇబ్బందుల్లో క్రీడాకారులు మార్నింగ్ వాక్ ప్రజలు

**భద్రాద్రి బ్యూరో, మహా:** రాష్ట్ర జాతీయ స్థాయి క్రీడ పోటీలకు, సింగరేణి కోల్ ఇండియా క్రీడలకు వేదికగా నిలిచిన సింగరేణి ప్రకాశం స్టేడియం అస్తవ్యస్తంగా నిలిచింది. గత ఐదు రోజులుగా వర్షాల వల్ల మైదానం బురదమయంగా మారింది. దీపావళి సందర్భంగా స్టేడియంలో వ్యాపారస్తులు టపాసుల అమ్మకాల కొరకు గుడారాలను ఏర్పాటు చేసుకున్నారు. అయితే కొందరు వ్యాపారులు భోజనాలతో పాటుగా మద్యాన్ని సేవించి అక్కడే కాళీ మద్యం సీసాలను వదిలి వెళ్ళడమే కాకుండా వాటిని పగలగొట్టి అధ్వానంగా మార్చారు. టపాకుల దుకాణాలకు ఏర్పాటు కొరకు సింగరేణి నుండి అనుమతులు తీసుకున్నారా లేదా అనే దానిపై కూడా చర్చ కొనసాగుతుంది. వ్యాపారాలు చేసుకున్నప్పుడు మద్యం సేవించి కాళీ సీసాలను పగలగొట్టి ప్రమాదకరంగా మార్చడం ఏమిటని కొంతమంది క్రీడాకారులు సూటిగా ప్రశ్నిస్తున్నారు. వ్యాపారం చేసుకున్న తర్వాత వాటి వ్యర్థాలను వారే తీయాల్సి ఉండగా స్టేడియంలో వదిలి వెళ్ళడం మూలంగా పగలు సాయంత్రం సమయాల్లో క్రీడాకారులు ఆటలు ఆడుకోలేని పరిస్థితి నెలకొంది. అధికారుల పర్యవేక్షణ లేని కారణంగానే టపాసుల దుకాణదారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించి సింగరేణి ప్రకాశం స్టేడియాన్ని అస్తవ్యస్తంగా తయారు చేశారని పలువురు మండిపడుతున్నారు.దీపావళి పండుగ ముగిసి ఐదు రోజులు కావస్తున్న టపాసుల వ్యర్థాలు మాత్రం ఇంతవరకు స్టేడియంలో నుండి తొలగించిన పరిస్థితి నెలకొంది. ఒక దిక్కు పగిలిపోయిన బీర్ సీసాల ముక్కలు మరో దిక్కు బాంబుల కవర్లు తో పాటుగా భోజనాలు చేసిన ఇస్తరాకులు ఇలా రకరకాల వ్యర్థాలు స్టేడియంలో ఉండడం వల్ల సాయంత్రం సమయంలో ప్రజలు వాకింగ్ ఇతర వ్యాయామాలు చేసుకోలేని దుస్థితిని ఏర్పర్చిన కారుకులపై సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రకాశం స్టేడియంలో పేరుకుపోయిన టపాసుల వ్యర్థాలను వెంటనే తొలగించి క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని క్రీడా సంఘాల నాయకులు కోరుతున్నారు. స్టేడియానికి ప్రతిరోజు పట్టణ వాసులతో పాటు ఇతర ప్రాంతాల నుండి ప్రజలు క్రీడాకారులు స్టేడియంలో ఆటలు ఆడుకునేందుకు వస్తుంటారని అలాంటి వేదికను టపాసుల వ్యాపారులు అధ్వానంగా మార్చి వ్యర్థాలను ఎత్తి వేయించకుండా వదిలి వెళ్ళడం ఏమిటని వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు. స్టేడియంలో అపరిశుభ్రత లేకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని క్రీడా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.







మహా పత్రిక
ANN తెలుగు

# పిల్లలకు పఠన సామర్థ్యం ఉండాలి

## ప్రతి రోజు మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అమలు

## ప్రధానోపాధ్యాయులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం, మహా:** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు వంద శాతం పఠన సామర్థ్యం ఉండాలనే ఉద్దేశ్యంతో అక్టోబర్ 27 (సోమవారం) నుంచి ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించి, కార్యక్రమ అమలుపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని అక్టోబర్ 27 (సోమవారం) నుంచి ప్రారంభిస్తున్నామని, పాఠశాల సమయాల్లో మాత్రమే ఈ కార్యక్రమం అమలు చేసేలా డిజైన్ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి రోజు గంట సమయం ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థుల రీడింగ్ స్కిల్స్ పెంచేందుకు ఉపాధ్యాయులు పట్టుదలతో కృషి చేయాలని అన్నారు. ప్రతి రోజు మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు గంట సేపు ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 5వ తరగతి చదివే పిల్లలకు ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలు చేయాలని అన్నారు. ప్రతి ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని అన్నారు. ఆంగ్ల భాష ఫొనెటిక్స్ బేసిక్ గా ఈ కార్యక్రమం డిజైన్ చేశామని అన్నారు. ప్రతి ఆంగ్ల అక్షరం ఎటువంటి సౌండ్ చేస్తుంది అనేది విద్యార్థులకు తెలిసేలా ఉపాధ్యాయుల బోధన ఉండాలని అన్నారు. చిన్న, చిన్న పదాలతో ఫొనోటిక్ సౌండ్ నేర్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి అక్షరం ఏం సౌండ్ చేస్తుంది అనే అంశం పిల్లలకు స్పష్టంగా ఉపాధ్యాయులు నేర్పించాలని అన్నారు. సులువైన పదాలతో ప్రారంభించి సరళంగా ఆంగ్లం చదివే సామర్థ్యం వచ్చేలా మెటీరియల్ తయారు చేశామని కలెక్టర్ తెలిపారు. ప్రతిరోజు టీచర్ ఆక్టివిటీ, స్టూడెంట్ ఆక్టివిటీ, ఒక స్టోరీ చెబుతూ పిల్లలను ఇంట్రాక్ట్ చేస్తూ ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని అన్నారు. మెటీరియల్ లో ప్రతిరోజు మనం పిల్లలకు నేర్పే పదాలను ఉపయోగిస్తూ వివిధ స్టోరీలను అందించామని, పదాలు నేర్పిన తర్వాత మెల్లగా పిల్లలతో ఆ స్టోరీలు చదివించాలని అన్నారు.




పిల్లలకు పదాలు చదవడం నేర్పే సమయంలో ప్రతి అక్షరం ఏ సౌండ్ చేస్తుందో తెలియజేయాలని అన్నారు. ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని నెల రోజుల పాటు సరిగ్గా అమలు చేస్తే ప్రతి ఒక విద్యార్థికి చదివే సామర్థ్యం వస్తుందని అన్నారు. ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంలో పిల్లలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని, తరగతి గదిలోని ప్రతి విద్యార్థికి అవకాశం వచ్చేలా చూడాలని అన్నారు. విద్యార్థులకు రెగ్యులర్ గా నేర్చుకున్నది రివిజన్ అయ్యేలా చూడాలని అన్నారు.పిల్లలకు ఫొనోటిక్ సౌండ్ తప్పనిసరిగా తెలిసేలా చదివించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో బెస్ట్ టీచర్స్ ఉన్నారని, కొంచెం దృష్టి సారిస్తే అద్భుతమైన ఫలితాలను సాధిస్తామని అన్నారు. ప్రతి బుధవారం విద్యార్థి రీడింగ్ స్కిల్స్ ఏ స్థాయిలో ఉన్నాయో (అక్షరాలు, పదాలు, వ్యాఖ్యాలు) యాప్ లో అప్ డేట్ చేయాలని, ఉపాధ్యాయులు వాస్తవ పరిస్థితులను అప్ డేట్ చేయాలని, తప్పుడు రిపోర్టులను పెట్టవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ వీడియో సమావేశంలో విద్యా శాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, సిఎంఓ ప్రవీణ్, ఆర్ఎంఓ ప్రభాకర్ రెడ్డి, మండల విద్యా శాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీపై యాంత్రిక పనిముట్లను పొందండి

**దమ్మపేట , మహా:** ఆధునిక వ్యవసాయ సాగుకు అవసరమైన అధునాతన వ్యవసాయ యంత్రాలను ప్రజా ప్రభుత్వం సబ్సిడీపై రైతులకు అందజేస్తుందని మండల వ్యవసాయ శాఖాధికారి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఓ ప్రకటన లో తెలిపారు. ఈ క్రింద పేర్కొన్న వ్యవసాయ పనిముట్లను రైతులు పొందవచ్చునని సూచించారు.ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణ లో బాగంగా 2025 26 సంవత్సరానికి గాను సబ్సిడీ పై రాష్ట్ర ప్రభుత్వం పలు రకాల పనిముట్లు అందచేస్తున్నాయి.యస్సీ ,యస్టీ సన్నకారు చిన్నకారు రైతులకు ఈ అవకాశం ఉంది.5 ఎకరాల లోపు రైతులకు 50శాతం సబ్సిడీ,5 ఎకరాల పై ఉన్న రైతులకు 40శాతం సబ్సిడీ అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ పథకం ద్వారా బ్యాటరీ స్ప్రేయర్లు237,పవర్ స్ప్రేయర్లు35,రొటావేటర్12,పవర్ వీడర్లు2,బ్రష్ కట్టర్3,పవర్ టిల్లర్స్2,మైజ్ షెల్లర్స్1, స్ట్రా బెల్లర్స్ 1, సీడ్ కమ్ ఫెర్టిలైజర్ డ్రిల్స్ 4,, డిస్క్ హారోస్,ఎంబి ప్లగ్ , కల్టివేటర్16 బండ్ ఫార్మర్స్2 అందుబాటులో ఉన్నాయి.దరఖాస్తు ఫారం తో పాటు పట్ట పాస్ బుక్ జిరాక్స్ ,ఆధార్ కార్డు ,కుల ధృవీకరణ పత్రం,ట్రాక్టర్ కి సంబంధించిన పరికరాలు అయితే అశ్వారావుపేట రైతు వేదిక నందు సంబంధిత ఏఇఓ కి అందచేయాలని తెలిపారు.ఈ అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నాగులచవితి సందర్భంగా వృద్ధాశ్రమంలో భోజన సత్కారం

## కాంగ్రెస్ నేత గోపి స్ఫూర్తిదాయక సేవ..




**మణుగూరు, మహా:** నాగులచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మణుగూరు పట్టణంలోని ఉడతనేనిగుంపు ప్రాంతంలోని అమ్మ నాన్న వృద్ధుల అనాధాశ్రమంలో శనివారం రేణుక అక్షర మహిళా మండలి ఆధ్వర్యంలో విశేష కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ప్రజా సేవకుడు గురిజాల గోపి తన వంతు సేవగా వృద్ధులకు భోజనం అందజేశారు. గురిజాల గోపి స్వయంగా వృద్ధులతో ముచ్చటించి, వారికి అన్నదానం చేశారు. సమాజంలో నిరుపేదలు, వృద్ధుల పట్ల మనస్ఫూర్తిగా సేవ చేయడం ప్రతి ఒక్కరి ధర్మమని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు పూనెం సరోజ, షబానా, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల సంస్కరణ వారోత్సవాల సందర్భంగా బైక్ ర్యాలీ





**సత్తుపల్లి,మహా:** పది రోజులు పాటు నిర్వహించే పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవంలో భాగంగా 15వ ప్రత్యేక పోలీస్(బెటాలియన్) ఆధ్వర్యంలో శనివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. దీనిలో భాగంగా మండల పరిధిలోని బి.గంగారం గ్రామం ప్రధాన రహదారిపై తలకు హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలపై నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా భాగంగా 15వ పటాలపు కమాండెంట్ ఏ.అంజయ్య మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల ఆత్మలకు శాంతి చేకూరాలని ఉద్దేశంతో ఉన్నతాధికారుల ఆదేశాలతో సహచర సిబ్బంది సహకారంతో ఈ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు.ఈ ర్యాలీ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ ఎస్ శ్రీ ఎస్.శ్రీధర్ రాజా,ఎస్.డి రంగారెడ్డి,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ కాలనీ సమస్యలను పరిష్కరిస్తా: ఎమ్మెల్యే పాయం



**బూర్గంపాడు మహా:** మండల కేంద్రమైన బూర్గంపాడులోని అంబే ద్కర్ కాలనీకి చెందిన సమస్యలను దశలవా రీగా పరిష్కరిస్తానని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బూర్గంపాడు 228 బూత్ కమిటీ ఆధ్వర్యంలో కాలనీ సమ స్యలపై ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంబేద్కర్ కాలంలోని సమస్యలను పరిష్కరి స్తానని కావలసిన సీసీ రోడ్లు మంజూరు చేస్తా నని ఆయన అన్నారు. కిన్నెరసాని రహదారికి నూతన రోడ్డు ఏర్పాటు చేస్తానని ఆయన అ న్నారు. కాలనీలో అర్హులైన వారందరికీ ఇంది రమ్మ ఇల్లు మంజూరు చేస్తానని ఆయన పే ర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లవే ళలా అందుబాటులో ఉంటానని ఆయన అ న్నారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు 228 బూత్ కన్వీనర్ అలవాల దుర్గాప్రసాద్, కో క న్వీనర్ నందిపాటి వెంకటేశ్వర్లు,బూత్ ఇంచా ర్జ్ కేసుపాక రాజేష్,పెరుమాళ్ళ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ పురం బీటీ రోడ్డుకు అటవీశాఖ అనుమతి





**జూలూరుపాడు, మహా:** మండల పరిధి రాజారావుపేట గ్రామం నుంచి ఏన్కూరు మండలం కేసుపల్లి గ్రామం మీదుగా బురద రాఘవాపురం వరకు చేపట్టిన నూతన బీటీ రోడ్డు నిర్మాణ పనులు అటవీ శాఖ అనుమతి లేక ఏడాదికాలంగా నిలిచిపోయాయి. గత ప్రభుత్వం ఈ రోడ్డు నిర్మాణం కొరకు సుమారు రూ.9 కోట్ల 75 లక్షల అంచనా వ్యయంతో 10.60 కిలోమీటర్ల తారు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరి చేసింది. టెండర్ల ప్రక్రియను కూడా అంతే వేగంగా పూర్తి చేయడంతో 14 ఆగస్ట్ 2023న సంబంధిత కాంట్రాక్టర్ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ పర్యవేక్షణలో పనులు ప్రారంభించారు. ఈ రోడ్డు నిర్మాణం 20 ఫిబ్రవరి 2025 నాటికి పూర్తి చేయాల్సి ఉంది. కానీ రెండు వైపులా మధ్యలో నాలుగు కిలోమీటర్ల మేర ఆటవీ ప్రాంతం ఉండటంతో రోడ్డు నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. ఈ క్రమంలో శనివారం భద్రాద్రి కొత్తగూడెం ఫారెస్ట్ డివిజనల్ అధికారి యు కోటేశ్వరరావు, స్థానిక రెవిన్యూ, పంచాయతీరాజ్ అధికారులతో కలిసి రోడ్డును పరిశీలించారు. రోడ్డు నిర్మాణంలో కోల్పోతున్న ఫారెస్ట్ ల్యాండ్ కు బదులుగా రెవిన్యూ అధికారులు జిల్లా కలెక్టర్ కు నివేదించిన సీతారామ కెనాల్ రోడ్డు ల్యాండ్ ను ఎఫ్డిఓ పరిశీలించారు. ఆ ల్యాండ్ ను ఫారెస్ట్ శాఖ స్వాధీన పరుచుకొని రోడ్డు నిర్మాణానికి అటవీశాఖ అనుమతి ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఆ ప్రాంత ప్రజలు ఈ లింక్ రోడ్డు నిర్మాణం పూర్తయితే ప్రజల రాకపోకలకు సౌకర్యవంతంగా ఉండటంతో పాటు, ఆ ప్రాంతం అభివృద్ధి చెందే అవకాశం ఉంది. దీంతో తరాలుగా ఆ ప్రాంత ప్రజలు కంటున్న కలలు నెరవేరనున్నాయి. కార్యక్రమంలో ఎఫ్ ఆర్ ఓ ప్రసాదరావు, ఆర్ఐ ఆదినారాయణ, పిఆర్ వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు. <

# పత్తి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

**బూర్గంపాడు మహా:** పత్తి రైతు ఆందోళన చెందుతున్న పరిస్థితి నెలకొందని, బూర్గంపాడు మండలంలో పత్తి రైతులు బతికే పరిస్థితి లేదని సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. టేకు ల చెరువు రైతు తేజావత్ బద్రు కు చెందిన ప త్తి పొలాలను సిపిఎం ఆధ్వర్యంలో సందర్శిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటేశ్వర్లు పత్తి రైతులు బతికే పరిస్థితి లే కుండా ఉందని ఈ సంవత్సరం పత్తి విత్తనాలు వేసిన దగ్గర నుండి ఒకటే వర్షా లు కురవడం వల్ల పత్తి చేలు ఊట పుట్టి పూర్తిగా దెబ్బతిన్నా యని ఆయన పేర్కొన్నారు.రైతు పెట్టిన పెట్టు బడి కూడా వచ్చే పరిస్థితి లేదని ఆయన అ న్నారు.ఈ సంవత్సరం దళారి చేతిలో మోస పోయే పరిస్థితి ఉందని, పత్తి కింటా రూ.400 0 నుండి రూ.4500 మాత్రమే రైతులకు ఇస్తు న్నారని ఆయన అన్నారు. సిసి ద్వారా పత్తి కొనుగోలు చేయాలని, కింటాకి 8000 రూపా యలు ఉంటేనే రైతు బతికే పరిస్థితి ఉందని ఆయన అన్నారు. రైతును కాపాడాల్సిన బా ధ్యత ప్రభుత్వం పైన ఉందని, అధికారులు దళారులపై చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.రైతు పండించిన పంటకి గిట్టుబాటు రేటు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యుడు గుంటక కృష్ణ , పాండవుల సైదమ్మ,తేజవత్ వసంత, ఇస్లావత్ నాగేశ్వరావు తేజవత్ రాకేష్ తేజావత్ సకురు తదితరులు పాల్గొ న్నారు.



# అంబేద్కర్ నగర్ చుట్టూ సింగరేణి అసంపూర్తి పనులు

* సింగరేణి నిధులు ఇవ్వక కాంట్రాక్టర్ల ఫిరాయింపు
* ప్రారంభించిన పనులకు మోక్షం ఎన్నడు..?
* నిరీక్షణలో కాలనీవాసులు



**సత్తుపల్లి, మహా:** సింగరేణి ప్రభావిత ప్రాంతాలలో ప్రధాన గ్రామమైన కిష్టారం అంబేద్కర్ నగర్ కాలనీలో ప్రజల త్రాగునీటి సమస్య పరిష్కరించడానికి వాటర్ ప్లాంట్,శుభకార్యాలకు ఇబ్బందులు కలగకుండా కమ్యూనిటీ హాల్,వర్షా కాల సమయంలో వరదలకు ఇల్లు మునుగుతున్నాయని అర్జీలు పెట్టుకుంటే డ్రైనేజీ నిర్మాణ పనులు సింగరేణి సంస్థ చేపట్టింది.పనులు ప్రారంభించి ఏళ్లు గడుస్తున్నా పూర్తి చేయడంలో ఎటువంటి పురోగతి లేదు.పనుల విషయమై కాంట్రాక్టర్లను ఆరా తీయగా సింగరేణి సంస్థ తమకు నిధులు కేటాయించడం లేదని సొంత నిధులతో పనులు పూర్తి చేయడం తమకు వీలు కాదని పిరాయిస్తున్నారు.సింగరేణి కాలుష్యంతో దిన దిన గండంగా జీవిస్తున్న కాలనీ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో సింగరేణి సంస్థ నిర్లక్ష్యం వహిస్తుందని,ప్రారంభించిన పనులకు మోక్షం ఎప్పుడుఅని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రారంభించిన పనులను తక్షణమే పూర్తిచేసి ఉపయోగంలోనికి తీసుకురావాలని డిమాండ్ చేశారు.





# కలుపు మందు తాగి ఆత్మహత్య

**.సత్తుపల్లి,మహా:** కుటుంబ కలహాల కారణంగా కూల్ డ్రింక్ లో కలుపు మందు కలుపుకొని కుమారుడుకి త్రాగించి తాను త్రాగిన సత్తుపల్లి పట్టణం ద్వారకాపురి కాలనీకి చెందిన సల్మా (29)శనివారం వరంగల్ ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందింది.తల్లి ఇచ్చిన కలుపు మందు త్రాగి అస్వస్థతకు గురైన సయాన్ (6సం") ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడు. కుటుంబ కలహాలకు గల కారణాలను పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# పేరుకి నియోజకవర్గ కేంద్రం సదుపాయాలకు దూరం

* ప్రభుత్వ కార్యాలయాలు, అభివృద్ధి సదుపాయాలు ఎక్కడ?
* కోర్టు, సబ్ డివిజన్ మార్పులతో కేంద్రం వెలితి
* నియోజకవర్గ కేంద్రం అని పేరు మాత్రమే మిగిలిందనీ ప్రజల్లో నిరాశ




**అశ్వారావుపేట, మహా:** పేరుకి నియోజకవర్గ కేంద్రం అయిన అశ్వారావుపేట అభివృద్ధి పరంగా మాత్రం వెనుకబడిపోయింది. నియోజకవర్గానికి సంబంధించిన ప్రధాన కార్యాలయాలు, ప్రభుత్వ విభాగాలు, సదుపాయాలు ఇక్కడ ఉండాల్సిన అవసరం ఉన్నా, అనేక విభాగాలు ఇతర మండలాలకు తరలిం చబడుతున్నాయి. తాజాగా పంచాయ తీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని అశ్వారావుపేట నుంచి ములకలపల్లికి మార్చే ప్రయత్నాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. గతంలో కోర్టు కూడా అశ్వారావుపేటలో కాకుండా దమ్మపేట లోనే కొనసాగిం చడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక విద్య, వైద్య, పరిపాలనా రంగాల్లో కూడా నియోజకవర్గ కేంద్రం అనే ప్రతిష్టకు తగ్గ సదుపాయాలు లేవని ప్రజలు చెబుతున్నారు. పేరుకే నియోజకవర్గ కేంద్రం... కానీ ప్రభుత్వ దృష్టి మాత్రం మైళ్ల దూరంలో ఉంది అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సర్కారు శాఖలు అశ్వారావుపేటకు కేంద్రీకరించకపోతే ప్రజలకు సౌకర్యం దూరమవుతుందని, ఇది అభివృద్ధిని అడ్డుకుంటుందని వారు హెచ్చరిస్తున్నారు. అశ్వారావుపేటను నిజమైన నియోజకవర్గ కేంద్రంగా తీర్చిదిద్దాలని, ప్రధాన కార్యాలయాలను తిరిగి ఇక్కడే ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. అభివృద్ధి దిశగా సమన్వయం కలిగేలా అన్ని శాఖలు ఒకే కేంద్రంలో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా నాగుల చవితి వేడుకలు

**నేలకొండపల్లి, మహా:** నెలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో నాగుల చవితి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. భక్తులు పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు పుట్టలో మహిళలకు పాలు పోసి నాగుల చవితి మొక్కులు తీర్చుకున్నారు అయ్యప్ప భక్తులు దేవాలయాలు ప్రత్యేక భజన కార్యక్రమం నిర్వహించారు అయ్యప్ప భక్తులు ప్రత్యేక కార్యక్ర మాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో గురుస్వామి పావులూరి వెంకటేశ్వరరావు, మాదాసు శ్రీనివాసరావు ,కొమ్మూరి నరేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.





## నాగదేవతకు పూజలుమొక్కులు చెల్లించిన భక్తులు

**జూలూరుపాడు, మహా:** నాగుల చవితి పర్వదినం సందర్భంగా జూలూరుపాడు, నర్సాపురం, అనంతరం, బేతాలపాడు, పాపకొల్లు, కాకర్ల తదితర గ్రామాలలో భక్తిశ్రద్ధలతోటి మహిళలు ఏకువ జామునే లేసి పుట్టల వద్ద నాగదేవతకు పూజా కార్యక్రమాలు నిర్వహించి పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. శనివారం మండల పరిధి కాకర్ల ప్రసిద్ధ పాలగుట్టపై వెలసీయున్న సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో ఉన్న నాగదేవత పుట్ట వద్ద భక్తులు భారీ సంఖ్యలో పాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ నాగుల చవితి పర్వదినం సందర్భంగా ఉపవాసం ఆచరిస్తూ, నియమ నిష్టలతో ఏకువ చామునే చన్నీటి స్నానం ఆచరించి పుట్టకు ధనిపోసి అనంతరం నాగదేవతకు ఇష్టమైన పాలు, పండ్లు, పలహారాలు తయారుచేసి, భక్తిశ్రద్ధలతో పుట్టలో పాలు పోసి మొక్కులు తీర్చుకుంటామని తెలిపారు. అదేవిధంగా మంచాలపై పడుకోకుండా రాత్రంతా జాగారం చేసి, మరుసటి రోజు పుట్టలో సద్ది పాలు పోయడంతో మొక్కులు పూర్తవుతాయని వారు తెలిపారు. పూజా కార్యక్రమాలలో పిల్లలు, పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పడొొచ్చినా ఎగిరే జెండా గులాభిదే

**దమ్మపేట , మహా :** స్థానిక పంచాయతీ ,మండల స్థాయిలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎగిరే జెండా బిఆర్ ఎస్ పార్టీదే నంటూ సింబాలిక్ గా ముందస్తుగా జెండా పండుగ జరపడం జరిగిందని మండల బిఆర్ ఎస్ పార్టీ అద్యక్షుడు దొడ్డా రమేష్ పేర్కొన్నారు. జిల్లా అద్యక్షుడు రేగా కాంతారావు ఆదేశానుసారం ప్రతి పంచాయతీ లో బిఆర్ ఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని ఇచ్చిన పిలుపులో భాగంగా శనివారం స్థానిక మండల కేంద్రంలో బిఆర్ఎస్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్ చార్జి ,మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు సూచనల మేరకు పంచాయతీ లలో రెండు రోజులపాటు జెండా ఆవిష్కరణ కార్యక్రామాలు జరపాలని కార్యకర్తలకు తెలిపారు. పంచాయతీ ఎన్నికల నగారా మ్రోగిన రోజునుండే బిఆర్ఎస్ గెలుపు బాటలు వేసుకుంటుందని , సర్పంచ్ ,యంపిపి ,జడ్పీటీసీ స్థానాలను బిఆర్ఎస్ పార్టీ దక్కించుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## బిటిరోడ్డును పూర్తిచేయాలంటూ ఆందోళన

**దమ్మపేట , మహా:** ఐటిడిఎ ఆద్వర్యంలో నిర్మించ తలపెట్టిన బిటి రోడ్డు పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. మండల పరిదిలోని మందలపల్లి నుండి దమ్మపేట విద్యుత్ సబ్ స్టేషన్ వరకు 2023 లో ఆనాటి అశ్వారావుపేట శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు కోటి 60 లక్షల రూపాయల నిధులతో పనులు ప్రారంభించారు. దాదాపుగా నాలుగు కిలోమీటర్ల పొడవునా బిటి రోడ్డు వేసేందుకు సర్వం సిద్ధం చేశారు. మెటల్ వరకు పోశారు. దానిపైనా డాంబర్ పోయాల్సి ఉంది. ఈ లోగా ప్రభుత్వం మారడంతో ఆ పనుల పై ఎవరూ దృష్టి సారించక పోవడంతో అర్ధాంతరంగా నిలిచిపోయా యని రైతాంగం ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు శనివారం సందర్శన చేయగా గుంతల మయంగా ,చాలా దుర్బలంగా రోడ్డు కనిపించడం జరిగిందని మహా ప్రతినిధి కి తెలిపారు. రైతాంగానికి ఉపయోగపడే రోడ్లను నిధుల కొరత సాకుతో నిలిపి వేయడం ,ప్రభుత్వం యొక్క అసమర్ద పాలనను తలింపజేస్తున్నాయని మండిపడ్డారు.

## తెలంగాణ రైజింగ్ సర్వేలో పాల్గొనండి:ఎమ్మెల్యే మట్టా రాగమయి

**సత్తుపల్లి,మహా:** తెలంగాణ రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనలో భాగంగా రూపొందించిన తెలంగాణ రైజింగ్2047 సర్వేలో పౌరులందరూ తప్పనిసరిగా పాల్గొనాలని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ కోరారు.గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25న ముగియనుండడంతో www.telangana.gov.in/telanganarising పైన తెలిపిన వెబ్సైట్ ద్వారా ప్రతి ఒక్కరూ తమ సలహాలు సూచనలు అందించవలసిందిగా ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ పౌరుల సర్వేలో ఇప్పటివరకు దాదాపు మూడు లక్షలకు పైగా పౌరులు పాల్గొని విలువైన సమాచారాన్ని అందజేశారని వెల్లడించారు.

## నవ మహిళా సాధికార కేంద్రంలో మహిళలకు చెక్కుల పంపిణీ

**కొత్తగూడెం టౌన్, మహా:** పాల్వంచ నవ లిమిటెడ్ సామాజిక కార్యక్రమాలలో భాగంగా ఏర్పాటు చేసిన నవ మహిళా సాధికార కేంద్రంలో తాటి ఆకుల కళాకృతులు విక్రయించడం ద్వారా రూ.1,35,700 వచ్చిన నగదును చెక్కు రూపంలో జనరల్ మేనేజర్ సి ఎస్ ఆర్ ఎం.జి.ఎం.ప్రసాద్, జనరల్ మేనేజర్ పవర్ ప్లాంట్ ఆర్.పి కిరణ్ లు శనివారం మహిళలకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ సి ఎస్ ఆర్ ఎం.జి.ఎం ప్రసాద్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబం సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుడాలని ఆ కుటుంబం ఎప్పుడూ ఆనందమయంగా ఉంటుందని పేర్కొన్నారు.